క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆత్మకూరు : మండల కేంద్రంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తాల్ల సంజయ్ కుటుంబాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయం అందించారు. అలాగే కామారం గ్రామంలో పరమేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కన్వీనర్ మాదాసి శ్రీధర్, ఓబీసీ కోఆర్డినేటర్ దేవరాజు, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి తనుగుల సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, నాయకులు గుండెబోయిన శ్యామ్, గంగినేని సతీష్, తాల్ల కిరణ్ ఉన్నారు.

నియామకం



కమలాపూర్ : కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ తౌటం రవీందర్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. తనకు అవకాశం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్, ఓబీసీ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

బీఆర్‌ఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



ఐనవోలు : మండలంలోని పంథిని, పున్నేలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు మండల ఇన్‌చార్జ్ గుజ్జ గోపాల్‌రావు సోమవారం తెలిపారు. పంథిని గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ముంజ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి కొమ్మాలు, యూత్ అధ్యక్షుడిగా పొన్న కోటి, పున్నేలు అధ్యక్షుడిగా జన్ను రాజు, ప్రధానకార్యదర్శిగా గుడికందుల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడిగా బోడ హరీష్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్‌రావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్‌అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, పంథిని ఎంపీటీసీ సోమేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్‌లు పల్లకొండ సురేష్, బరిగల సదానందం, మండల నాయకులు తీగల లక్ష్మణ్‌గౌడ్, తాండ్ర కోమలత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ధర్మసాగర్ : మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏఈ సుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా ఎల్కుర్తి, కరుణాపురం 11 కేవీ ఫీడర్ల పరిధిలో గల గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు : మండలంలోని కొండపర్తి సబ్‌స్టేషన్ పరిధిలో చెట్టు కొమ్మల కత్తిరింపు, లైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఏఈ శివకుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు బట్టుపల్లి ఫీడర్ పరిధిలోని కొండపర్తి గృహావసరాలు, వ్యవసాయ బోర్లకు, అదే విధంగా సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు ముల్కలగూడెం ఫీడర్ పరిధిలోని ముల్కలగూడెం, నరసింహులగూడెం గ్రామాల ఇళ్లు, వ్యవసాయ బోర్లకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. రైతులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు.

బైండోవర్ ఉల్లఘించిన వ్యక్తికి జరిమానా

పరకాల : బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి పరకాల ఎక్సైజ్ అధికారులు రూ.50వేల జరిమానా విధించారు. గీసుకొండ మండలంలోని జాన్‌పీరిలుకు చెందిన భూక్యా కొమ్మాలు గుడుంబా విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని గీసుకొండ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అయితే కొమ్మాలు బైండోవర్‌ను దిక్కరిస్తూ మళ్లీ గుడుంబా విక్రయిస్తూ పట్టుబడటంతో రూ.50వేల జరిమానా విధించి అతని నుంచి వసూలు చేసినట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. బైండోవర్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

నిలువెత్తు నిర్లక్ష్యం..

- రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలను తొలగించని అధికారులు
- రాత్రివేళల్లో ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకోలు

ఆత్మకూరు : అభివృద్ధి పనుల్లో అధికారుల, కాంట్రాక్టర్ల పనితీరును చూసి పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకునే ఉద్దేశంతో మండల కేంద్రంతో పాటు కామారం గ్రామంలో సీసీ రోడ్లు వేశారు. అయితే రోడ్లు వేసే సమయంలో వాటి మధ్య ఉన్న విద్యుత్ స్తంభాలను అలాగే వదిలేశారు. దీంతో విద్యుత్ స్తంభాలు రోడ్డు మధ్యలోనే ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ స్తంభాలు కనిపించడం లేదని ద్విచక్ర వాహనదారులతో పాటు ఆటో, కారు, ఇతర వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించి స్తంభాలు తొలగించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆత్మకూరు శంకరయ్య గడ్డపై, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు



స్తంభాలు తొలగించాలి



ఊరి మధ్యలో సీసీ రోడ్డు వేశారు బాగానే ఉంది. కానీ రోడ్డు నిర్మాణం చేసేముందు విద్యుత్ స్తంభాలను అలాగే వదిలేశారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మించే సమయంలో అధికారులు పర్యవేక్షించి స్తంభాలను తొలగించాల్సి ఉంటే ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉండేది. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్తంభాలను తొలగించాలి.

\- కటుకోజ్వల సాంబశివరావు, రిటైర్డ్ ఉద్యోగి

ప్రమాదాలు జరిగితేనే పట్టించుకుంటారా



ఆత్మకూరు, కామారం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మించి మధ్యలో విద్యుత్ స్తంభాలను అలాగే వదిలేశారు. వీటిని తొలగించి పక్కన ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అలా చేయలేదు. దీంతో స్థానికులు, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికై నా అధికారులు స్పందించి స్తంభాలను తొలగించాలి.

\- ఇర్సడ్ల సదానందం, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు

తాగునీటి ఎద్దడిని తొలగించండి

- నిరసనకు దిగిన మహిళలు

ఐనవోలు : మండల కేంద్రంలోని పదోవార్డులో నెలకొన్న తాగునీటి ఎద్దడిని తొలగించాలని మహిళలు సోమవారం నిరసనకు దిగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యాదవ కాలనీని అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మిషన్ భగీరథ నీరు రెండు రోజులకు ఒకసారి నల్లాలు ద్వారా విడుదల చేస్తున్నారని అన్నారు. నీరు వదిలిన రోజు కూడా సరిపడ ఇవ్వడం లేదని, చాలాదూరం వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకుంటున్నామని చెప్పారు. నీటి సమస్యను తాత్కాలికంగా తొలగించడానికి యాదవ కాలనీలో గతంలో వేసిన బోరుకు చేతిపంపు బిగించాలని పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రత్యేకాధికారులు గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

అలాగే కాలనీ వాసుల నీటి సమస్యను పరిష్కరించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు నల్లబెల్లి చిన్న రాజు కోరారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడుతామన్నారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో ఉడుత కేతమ్మ, ముడిక రామక్క, ఉడుత ఎల్లమ్మ, సత్తమ్మ, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పొదుపు అలవర్చుకోవాలి

ధర్మసాగర్ : మహిళలు పొదుపు అలవర్చుకోవాలని స్నేహ ఫ్యామిలీ సొసైటీ అధ్యక్షురాలు స్వరూప అన్నారు. జాతీయ మహిళా పొదుపు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉపాధ్యాయ కుటుంబాలతో పాటు పూర్వ వరంగల్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ కుటుంబాలు, మహిళలు, పురుషులు ఆదివారం లష్కర్ బజార్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఆ సంస్థ అధ్యక్షురాలు స్వరూప మాట్లాడుతూ.. మహిళలు పొదుపును అవర్చుకోవాలని, తద్వారా ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. సంస్థ కోశాధికారి సరళ కుమారి, జిల్లా విశ్రాంత అటవీశాఖ అధికారి పురుషోత్తం, ఉపాధ్యాయులు వసుమతి, ధర్మప్రకాశ్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, విజయవర్ధన్‌రెడ్డి, శ్రీధర్, విమల, రాజశ్రీ,, దేవేందర్‌రెడ్డి, ఉషాకృష్ణమూర్తి, రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్వరూప

'లండన్ సిటీ' ఎగ్జిబిషన్ ప్రారంభం



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హన్మకొండ అర్బన్: నగరంలోని బాలసముద్రంలో కుడా మైదానంలో ఏర్పాటు చేసిన 'లండన్ సిటీ' ఎగ్జిబిషన్‌ను ఆదివారం సాయంత్రం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు, పెద్దలు సాయంకాలం వేళ ఎగ్జిబిషన్‌ను సందర్శించి ఉల్లాసంగా ఉత్సాహంగా గడపాలని సూచించారు. ఎగ్జిబిషన్ యజమాని అస్లాం మాట్లాడుతూ త్రినగర ప్రజల కోసం ఈసారి సరికొత్త లండన్ నగరం, యూనివర్సల్ స్టూడియోస్‌ను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. సందర్శకులను ఆకట్టుకునేలా లండర్ బ్రిడ్జి స్వాగతం పలుకుతున్నట్లు సెట్టింగ్‌తో గేటు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పిల్లలు, పెద్దలను ఆకర్షించేలా అంతర్జాతీయ స్థాయిలో ఇటాలియన్ టైప్ అమ్యూజ్‌మెంట్ పార్కు, దేశంలోని విభిన్న సంస్కృతులను ప్రతిబింబించే రాజస్థాన్, లక్నో, హర్యానా తదితర రాష్ట్రాల కలంకారీ, చేనేత, ఫ్యాన్సీ దుస్తులు, ఫ్యాన్సీ బ్యాంగిల్స్, ఇమిటేషన్ జ్యూవెలరీ, లెదర్ గూడ్స్, రుచికరమైన కలకత్తా చాట్‌బండర్, సిమ్లా మిర్చి, ఢిల్లీ పాపడ, శీతల పానీయాలు, ఐస్‌క్రీములు, తదితర ఐటమ్స్‌తో కూడిన సుమారు 100 పైగా స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి, ఎగ్జిబిషన్ మేనేజర్ ఫిరోజ్, కార్పొరేటర్లు రావుల కోమల, పోతుల శ్రీమాన్, నాయకుడు సారంగం, తదితరులు పాల్గొన్నారు.

నేడు సన్నాహక సమావేశం

శాయంపేట : పట్టణంలోని కుందూరుపల్లి ఏఎస్‌ఆర్ గార్డెన్‌లో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, వరంగల్ పార్లమెంట్ ఎన్నిల ఇన్‌చార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు.

బ్యాగుల పంపిణీ

కాజీపేట: కాజీపేట పట్టణంలోని పలువురు పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు స్కూల్ బ్యాగులను సోమవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను గుర్తించి క్లబ్ అధ్యక్షుడు రఘు ఆధ్వర్యంలో బ్యాగులను అందించారు. కార్యక్రమంలో చార్టెడ్ అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్ రావు, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణమాచార్య విగ్రహ ఆవిష్కరణ

కమలాపూర్ : మండలంలోని శనిగరంలో గల శ్రీరుక్మిణీ సత్యభామసమేత శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ ఆవరణలో ఆలయ ప్రధాన అర్చకుడిగా పని చేసిన గోవర్ధన పెద్ద కృష్ణమాచార్యస్వామి (పెద్ద అయ్యగారు) విగ్రహ ఆవిష్కరణ సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి త్రిదండి వ్రతధర రామానుజ జీయర్‌స్వామి ముఖ్య అతిథిగా హాజరై గోవర్ధన పెద్ద కృష్ణమాచార్యస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం తిరుకొండ్యూర్ శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం, సుందరకాండ హోమాల్లో పాల్గొన్నారు. అనంతరం గోవర్ధన పెద్ద కృష్ణమాచార్యస్వామి కుటుంబ సభ్యులు మహాఅన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన శ్రీనివాసాచార్యులు, కాందూరి శ్యామ్‌సుందరాచార్యులు, కుటుంబ సభ్యులు, శిష్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో కృష్ణమాచార్యస్వామి కుటుంబ సభ్యులు

అంబేడ్కర్ కలలు సాకారం చేయాలి

కాజీపేట రూరల్: ఆర్థిక అసమానతలు లేని సమసమాజ స్థాపన నిర్మాణం కోసం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కన్న కలలను సాకారం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాజీపేట డీజిల్‌షెడ్ రైల్వే సీనియర్ డీఎంఈ ఎ.స్వరాజ్‌కుమార్, రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్ సూచించారు. రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ డీజిల్‌షెడ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని సోమవారం నిర్వహించారు. స్వరాజ్‌కుమార్, ఎ.శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ నాయకులు శ్రీనివాస్‌నాయక్, శ్రీనుబాబు, ఓబీసీ నాయకుడు సంతోష్‌కుమార్ మాట్లాడుతూ అంబేడ్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో రైల్వే ఏడీఎంఈ భానుప్రకాశ్, ఏసీఎంపీ రవీంద్రకుమార్, ఎస్సీ, ఎస్టీ బ్రాంచ్ చైర్మన్ శ్రీనివాస్‌నాయక్, సెక్రటరీ శ్రీనుబాబు, మజ్దూర్ యూనియన్ నాయకులు పి.వేదప్రకాశ్, జి.రాజేశ్వర్‌రావు, రైల్వే సంఘ్ నాయకులు జగదీశ్వర్‌రావు, ఎల్ఎఫ్ రాజశేఖర్, ఈఎఫ్ అమల్‌రావు, ప్రదీప్‌లోండే, జిట్ట రాజలింగం, టి.ప్రవీణ్, పాండు, కార్మికులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న రైల్వే సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్

ఆర్థిక పరిపుష్టికి పరపతి సంఘాలు దోహదం

హన్మకొండ కల్చరల్: ఆర్థిక అవసరాలకు పరపతి సంఘాలు ఎంతగానో ఉపయోగపడుతాయని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సిద్దోజు విద్యాసాగర్ అన్నారు. హనుమకొండ ములుగురోడ్డులోని ఆదర్శ విశ్వబ్రాహ్మణ సంక్షేమ భవనంలో విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయ సహకార పొదుపు, పరపతి సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల దేవాచారి, ఉపాధ్యక్షుడిగా శ్రీపాద సుధాకర్‌రావు, సహాయ కార్యదర్శిగా చిలుపూరి శ్రీధర్, కోశాధికారిగా డాక్టర్ పాడిశెట్టి విష్ణువర్ధన్, డైరెక్టర్లుగా మట్టివాడ బ్రహ్మాచారి, ఏటూరి శేఖర్, పుప్పాల ఆంజనేయులు, రాగి కరుణాకర్‌ను ఎన్నుకున్నారు. కలకోట నరసింహాచారి, లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. చక్రపాణి, పానుగోటి సారంగపాణి, సిద్దోజు సూర్యనారాయణ, ఆకోజు సురేందర్, కాసోజు శ్రీనివాస్, దేవరకొండ నరేందర్, విశ్వబ్రాహ్మణ కులస్తులు పాల్గొన్నారు.



విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం కార్యవర్గం

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ: శ్రీరామనవమి, పునర్వసు నక్షత్రం సందర్భంగా మెట్టుగుట్టపై గల సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం, అనంతరం యాగశాలలో మూలమంత్ర హోమం, రుద్ర హోమం నిర్వహించారు. శ్రీరాముడిని పెండ్లి కుమారుడిగా తయారు చేశారు. సాయంత్రం లక్ష్మీసహస్ర నామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషభారతి, శివాలయం చైర్మన్ పైడిపాల రఘుచందర్, ధర్మకర్తలు బైరి రాజుగౌడ్, దండిగం శ్రీనివాస్, రొడ్డ దయాకర్, బోగి కేదారి, వస్కుల ఉమ, మాడిశెట్టి జ్ఞానేశ్వరి, అర్చకులు పరాశరం విష్ణువర్ధన చార్యులు, రాగిచేడు అభిలాష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, మణిశర్మ, భక్తులు అద్దెంకి సురేష్, వెంకన్న పాల్గొన్నారు. నేడు ఉదయం ఉత్సవమూర్తులకు అభిషేకం, మూల మంత్రహోమం, సాయంత్రం అంకురార్పణ, ధ్వజరోహణ, అగ్నిప్రతిష్ఠాపన, హోమం, బలిహరణ, నీరాజన మంత్ర పుష్పం, నిర్వహించనున్నట్లు ఈఓ శేషుభారతి తెలిపారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ఆలయాల విలీనాన్ని రద్దుచేయాలి

మడికొండ: మడికొండలో మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంపై ఉన్న శివాలయం, రామాలయాన్ని విలీనం చేయడాన్ని నిలిపివేయాలని గ్రామస్తులు, భక్తులు కోరారు. రామాలయ అర్చకుడు విష్ణువర్ధనాచారి, ఇతర ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈమేరకు శివాలయం చైర్మన్ పైడిపాల రఘుచందర్ ఆధ్వర్యంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీకాంత్, డిప్యూటీ కమిషనర్ సునీతను పలువురు సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్టుగుట్టపై ఉన్న రామాలయం, శివాలయం విలీనం కోసం ఎండోమెంట్ శాఖ ఇచ్చిన సర్క్యూలర్‌ను రద్దు చేయాలన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి



పరకాల : మాట్లాడుతున్న కాళీప్రసాద్‌రావు



శాయంపేట : ఇంటింటా ప్రచారంలో సత్యపాల్‌రెడ్డి



వేలేరు : మాట్లాడుతున్న మాజీ మంత్రి



దామెర : ప్రచారం నిర్వహిస్తున్న సత్యనారాయణ



ఆత్మకూరు : ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న రాజవీరు

పరకాల : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు ఖాయమని ఆ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు అన్నారు. పరకాల నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీకు పెరుగుతున్న ప్రజాధరణతోపాటు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులపై ఉన్న వ్యతిరేకతతో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే పరకాల నియోజకవర్గంలోనే 50వేల మెజార్టీ వస్తుందని జోస్యం చెప్పారు. తండ్రి పేరు చెప్పుకొని కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య బరిలో నిలవడం, బీఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తి అని, కానీ ప్రజలు అరూరిని గెలుపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, కాచం గురుప్రసాద్, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ ప్రధానకార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లు గెలుపొంది కేంద్రంలో అధికారంలోకి వస్తుందని, మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని 306 బూత్‌లల్లో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పల్లె, పట్నం అనే బేధం లేకుండా ప్రధాని మోదీ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో పేద, మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా దేశాన్ని కాపాడుకున్న గొప్ప నాయకుడు మోదీ అని కొనియాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, మండల ప్రధానకార్యదర్శి రామకృష్ణ, బూత్ అధ్యక్షుడు బాసాని నవీన్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు విద్యాసాగర్, రమణారెడ్డి, సుమన్, సంజీవ్, సుధాకర్, సాంబయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆ పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు, మండల కోఆర్డినేటర్ మేకల రాజవీరు కోరారు. మండలంలోని పెంచికలపేటలో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలను కలిసి బీజేపీ ప్రభుత్వ పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, బూత్ అధ్యక్షుడు మంగ మల్లికార్జున్, కొలగాని సుధాకర్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ స్థానంలో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు ఖాయమని మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయరామారావు అన్నారు. మండలంలోని కమ్మరిపేటలో సోమవారం ఆయన స్వగృహంలో బూత్ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి కావాలంటే ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజు, బూత్ అధ్యక్షుడు కత్తి ప్రశాంత్, నీలం సతీష్, మాలోతు రాజు, నవీన్, ఎల్లయ్య, కనుకయ్య తదితరలు పాల్గొన్నారు.

దామెర : రానున్న వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మండల కోఆర్డినేటర్ గుజ్జ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని 116 బూత్‌లో సోమవారం గడపగడప తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను గెలించాలని కోరారు. ప్రధాని నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని అయ్యే విధంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలన్నారు. మండల అధ్యక్షుడు నాగరాజు, ప్రధానకార్యదర్శి రాజ్‌కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి సుధాకర్(వాజ్‌పేయి), శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ రమేష్, బూత్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, బీఎల్ఏ బాలకృష్ణ పాల్గొన్నారు.

'బీజేపీకి మంద కృష్ణ మద్దతు బాధాకరం'

కాజీపేట: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామంటూ కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా మోసం చేస్తున్నప్పటికీ మంద కృష్ణమాదిగ సొంత ఎజెండాతో బీజేపీకి మద్దతు ప్రకటించడం బాధాకరమని మాదిగ సంఘాల ఫ్రంట్ నాయకులు విమర్శించారు. కాజీపేట మీడియా పాయింట్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగ హక్కుల దండోరా, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, ఇటుక రాజు మాదిగతో మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు తాము మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీని ఓడించడానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ వ్యూహాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వేముల బలరాము, కోరిపల్లి శ్రీనివాస్, కొట్టె పద్మయ్య, ఎస్.బాలరాజు, కె.శ్రావన్, జీవీ.రమణ, గిన్నారపు సంగీత్ కుమార్, ఇల్లందుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.